




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
ఫిబ్రవరి 19, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## కృష్ణా నీటి వివాదంలో కేంద్రం జోక్యం చేసుకోవాలి

మూసీ పునరుద్ధరణకు రూ.4 వేల కోట్లు ఇవ్వండి

అఖిల భారత నీటిపారుదలశాఖ మంత్రుల సదస్సులో మంత్రి ఉత్తమ్

## రణ్‌వీర్‌కు సుప్రీం చీవాట్లు

యూట్యూబ్ షోలో అసభ్యకర వ్యాఖ్యలపై మండిపాటు

సమాజానికే అవమానం అంటూ అభ్యంతరం

ప్రస్తుతానికి అతడిని అరెస్ట్ చేయవద్దంటూ ఆదేశం





# సైబర్ భద్రతలో సూపర్: సీఎం రేవంత్

### తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉంది

### షీల్డ్-2025 సైబర్ సెక్యూరిటీ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి

### సైబర్ నేరాల దర్యాప్తులో ఆదర్శంగా ఉన్నాం

హైదరాబాద్: సైబర్ భద్రతలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సైబర్ నేరాల దర్యాప్తులోనూ దేశానికే ఆదర్శంగా ఉన్నామని చెప్పారు. ఈ తరహా నేరాలను నియంత్రించడంలో జాతీయ స్థాయిలో తెలంగాణ ముందు వరుసలో ఉందంటూ కేంద్ర ప్రభుత్వం కితాబిచ్చిందని గుర్తు చేశారు. సైబర్ నేరాలు ఆకాశమే హద్దుగా కొత్త రూపాలు సంతరించుకుంటున్నాయని, వీటిని అరికట్టేందుకు ఒక రాష్ట్రం చేసే ప్రయత్నాలు ఫలితాలను ఇవ్వవని, రాష్ట్రాలన్నీ సమన్వయంతో దేశం ఒక యూనిట్‌గా పనిచేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇందుకు షీల్డ్-2025 వంటి సైబర్ సెక్యూరిటీ సదస్సులు మంచి వేదికలుగా నిలుస్తాయని అన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ), సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) సంయుక్త ఆధ్వర్యంలో హెచ్ఐసీసీలో రెండురోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి 'షీల్డ్%-%2025 సైబర్ సెక్యూరిటీ సదస్సు'ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి సీఎం మంగళవారం ప్రారంభించారు. అలాగే టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు చెందిన సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ (సీఓసీ), సైబర్ ఫ్యూజన్ సెంటర్ (సీఎఫ్‌సీ), చిన్నారులపై లైంగిక వేధింపుల కేసులను పరిష్కరించే చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం సదస్సునుద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

**హెల్ప్‌లైన్ నంబర్ 1930 అందరికీ చేరాలి**

'సైబర్ నేరగాళ్లు ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా దాదాపు రూ.22 వేల కోట్లు కాజేసినట్టు అంచనాలు ఉన్నాయి. ప్రజల జీవన స్థితిగతులను, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ఇలాంటి ప్రమాదకరమైన పరిణామాలను అరికట్టాల్సిన అవసరం ఉంది. ఫేక్‌న్యూస్, సోషల్ మీడియా ద్వారా తప్పుడు సమాచార వ్యాప్తి కూడా సమాజానికి చేటు చేస్తున్నాయి. సమాజంలో కొంతమంది జరగని నేరాలు జరిగినట్టు, జరగని దాడులు జరిగినట్టు లేదా మరో రూపంలో డీప్ ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తున్నారు. ఆర్థిక నేరాలతో పాటు ఇలాంటి వాటన్నింటినీ నియంత్రించాల్సిన అవసరం ఉంది. సైబర్ నేరాలను అరికట్టడానికి ఐటీ సంస్థలు, నిపుణులతో కలిసి తెలంగాణ నిబద్ధతతో పనిచేస్తోంది. ఇందులో భాగంగా సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 నిర్విరామంగా 24 గంటలూ పనిచేస్తోంది. ఈ విషయాన్ని అందరికీ చేరవేయాలి..' అని ముఖ్యమంత్రి

(మిగతా 2వ పేజీలో)



# ఏపీకి గ్రోత్ ఇంజన్‌గా ఆక్వా పరిశ్రమ

### టెక్నాలజీ వాడితే అద్భుత ఫలితాలు

### నూతన పద్ధతులతో 30% వృద్ధి సాధ్యం

### ఏఐతో రొయ్యల వ్యాధులు విశ్లేషించవచ్చు

### ప్రకృతి సేద్యంతో ప్రపంచవ్యాప్త డిమాండ్

### ఆక్వా రంగానికి ప్రభుత్వ ప్రాధాన్యం

### నిబంధనల ప్రకారమే సాగు చేపట్టాలి

### 'ఆక్వా టెక్ 2.0' సదస్సులో సీఎం

అమరావతి, ఫిబ్రవరి 18 : రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి ఆక్వా రంగం గ్రోత్ ఇంజన్‌గా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. టెక్నాలజీని వాడితే ఆక్వా రంగంలో మరిన్ని అద్భుత ఫలితాలు సాధించవచ్చన్నారు. ఖర్చులు తగ్గించేందుకు, నాణ్యత పెంచేందుకు కృత్రిమ మేధ (ఏఐ)ను ఆక్వా రంగంలోనూ విరివిగా వాడాలన్నారు. రొయ్యలకు ఏ జబ్బులు వచ్చే అవకాశం ఉందో ఏఐతో ముందే విశ్లేషించి తెలుసుకోవచ్చని, సరైన మందులతో ముందుగానే చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. సాంకేతికను జోడించి, నూతన పద్ధతులు అవలంబిస్తే.. ఆక్వా రంగంలో 30్క వృద్ధి రేటు సుసాధ్యం చేయవచ్చని చెప్పారు. విజయవాడలోని

(మిగతా 2వ పేజీలో)

# ఐదేళ్లలో వాణిజ్యం రెట్టింపు

### అదే లక్ష్యంతో ముందుకెళ్దాం

### ద్వైపాక్షిక చర్చల్లో భారత్, ఖతార్ సంయుక్త నిర్ణయం

### ప్రధాని మోదీతో భేటీ అయిన ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్



న్యూఢిల్లీ: వచ్చే ఐదేళ్లలో ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని రెట్టింపు స్థాయికి పెంచుకోవాలని భారత్, ఖతార్ నిర్దేశించుకున్నాయి. ప్రస్తుతం 14 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 28 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ మేరకు ద్వైపాక్షిక చర్చల్లో పలు ఒప్పందాలు చేసుకున్నాయి. ఇరు దేశాల మధ్య సంబంధాన్ని 'వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచుకోవాలని నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు భారత ప్రధాని మోదీ, ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమాద్ అల్-థానీ మధ్య మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిగాయి.

**ఐదు ఒడంబడికలపై సంతకాలు**

ఆర్థిక భాగస్వామ్యం, సహకారం, యువజన వ్యవహారాలు, క్రీడలు, పురాతన వస్తువుల నిర్వహణ తదితర అంశాల్లో ఐదు ఒడంబడికలపై ఇరు దేశాధినేతలు సంతకాలు చేశారు. ఇరు దేశాల మధ్య ద్వంద్వ పన్నుల విధానం నివారణ ఒప్పందం పొడిగింపుపైనా సంతకాలు జరిగాయి. " ఖతార్‌తో ద్వైపాక్షిక బంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచాం. వాణిజ్యం, ఇంధన భద్రత, పెట్టుబడులు, సాంకేతికత, ఇరు దేశస్తుల మధ్య సత్సంబంధాలు తదితర అంశాల్లో పరస్పర భాగస్వామ్య ధోరణిని ఇక మీదటా కొనసాగిస్తాం" అని ఇరు దేశాల

(మిగతా 2వ పేజీలో)



# తప్పుడు కేసు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్ట్ చేశారు: వైసీపీ అధినేత జగన్

### కక్ష సాధింపు చర్యకు అద్దం పట్టేలా వంశీ అరెస్టన్న జగన్

### గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి వ్యవహారంపై సత్యవర్ధన్ ఫిర్యాదు

### వంశీ తప్పులేదని న్యాయమూర్తి ముందు సత్యవర్ధన్ వాంగ్మూలం ఇచ్చాడన్న జగన్

వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. తప్పుడు కేసులు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్టు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు విజయవాడ సబ్ జైల్లో వల్లభనేని వంశీతో ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వంశీని అరెస్టు చేసిన తీరు రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలకు నిదర్శనమని చెప్పారు. నాడు గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై దాడి జరగగా... అందులో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారని జగన్ గుర్తుచేశారు. అదే సత్యవర్ధన్ న్యాయమూర్తి వద్ద వాంగ్మూలం ఇస్తూ.. వంశీ ఎలాంటి తప్పు చేయలేదని చెప్పారన్నారు. అయినప్పటికీ వంశీపై ప్రభుత్వం తప్పుడు కేసు పెట్టిందని ఆరోపించారు. టీడీపీ నేత పట్టాభితో నాటి గన్నవరం ఎమ్మెల్యే వంశీని అత్యంత దారుణంగా తిట్టించారని జగన్ ఆరోపించారు. అసభ్య పదజాలంతో తిడుతూ పట్టాభి రెచ్చగొట్టారని చెప్పారు. గన్నవరం వెళ్లి సవాళ్లు విసిరారని గుర్తుచేశారు. ఈ క్రమంలో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ జరిగిందని, టీడీపీ ఆఫీసుపై దాడికి కారణం పట్టాభి రెచ్చగొట్టడమేనని వివరించారు. పోలీసులు లాఠీచార్జి చేసి అందరినీ చెదరగొట్టారని వివరించారు. ఆ సమయంలో

(మిగతా 2వ పేజీలో)

# ఫ్యూచర్, ఫోర్త్ సిటీల పేరుతో డ్రామాలు..: కేటీఆర్

### రేవంత్‌రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి పట్టింపు లేదు

### ఆమనగల్లు రైతుదీక్ష సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### రేవంత్ కుటుంబ సభ్యులు ఇటీవల వెయ్యి ఎకరాలు నొక్కేశారు

### భూముల రేట్లు పెంచేందుకు అత్తగారి ఊరుకు పెద్ద రోడ్డు వేస్తున్నాడు

### నిజాయితీగల మోసగాడు.. అన్నివర్గాల ప్రజలను మోసం చేశాడు



ఆమనగల్లు: ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ డ్రామా ఆడుతున్నారని, ఆయనకు రియల్ ఎస్టేట్ గురించి తప్ప స్టేట్ గురించి పట్టింపు లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ధ్వజమెత్తారు. 'వెల్దండలో సీఎం రేవంత్‌రెడ్డికి 500 ఎకరాల భూమి ఉంది. ఆయన కుటుంబ సభ్యులు ఇటీవల వెయ్యి ఎకరాలు నొక్కేశారు. మాడ్గుల ప్రాంతంలో భూముల రేట్లు పెంచేందుకు అత్తగారి ఊరుకు పెద్ద రోడ్డు వేస్తున్నాడు..' అని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి సీఎం అయిన తర్వాత 35 సార్లు ఢిల్లీ వెళ్లివచ్చాడని, కనీసం 35 పైసలు కూడా తేలేదని విమర్శించారు. కల్వకుర్తి నుంచి కొడంగల్‌కు వలస వెళ్లిన రేవంత్‌రెడ్డి అక్కడా, ఇక్కడా చేసిందేమీలేదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి పతనం కల్వకుర్తి నుంచే ప్రారంభం కావాలని

(మిగతా 2వ పేజీలో)



# మురికికోపంగా మారిన కాప్రా శ్రీనగర్‌కాలనీ


పేరుకు శ్రీనగర్ - వసతులు అధ్వాన్నం

సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పట్టించుకునే నాధుడేడి

రోడ్లపై ఏరులై పారుతున్న మురికి నీరు

నిద్రావస్థలో అధికార యంత్రాంగం

కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 18:కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో రోడ్లన్నీ మురికి కోపంగా మారాయి. కాలనీలో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి.మురికి నీటిలోనే రాక పోకలు సాగించాల్సిన దుస్థితి.పేరుకు మాత్రమే శ్రీనగర్. అద్వాన్నపు వసతులతో కాలమెల్ల తీస్తు న్నాం. సమస్యలతో కాలనీవాసులు కొట్టుమిట్టాడుతున్నారు. రోడ్లపై మురికి నీరు ఏరులై పారు తున్న అధికార యంత్రాంగం నిద్రమత్తు వీడటం లేదు. మా మొర అరణ్యరోధన అవుతుందని కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శ్రీనగర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని నివాసాలకు తగ్గట్టుగా అవుట్ లెట్ సక్రమంగా లేకపోవడంతో తంచుగా మురికి నీరు నిలిచిపోయి రోడ్లపై పొంగిపొర్లుతున్నాయని కాలనీ సంక్షేమ సంఘం అధ్య క్షుడు రాగి సుమంత్ రెడ్డి అన్నారు.అది చాలాదన్నట్టుగా వినాయక నగర్ కాలనీ డ్రైనేజీ పైప్లైన్ సైతం శ్రీనగర్ కాలనీ కి లింక్ చేయడంతో ప్రతిరోజు తాము నరకయాతన అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్య పరిష్కారం కోసం గతంలో స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్, సంబంధిత అధికారులకు అర్జీ పెట్టుకున్న ఫలితం లేకపోయిందని వాపోతున్నారు. కాలనీలో వసతులు కల్పిస్తారా లేక కాలనీని వదిలిపెట్టి వెళ్లిపోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది అంటున్నారు. వెలగని వీధి దీపాలు, అరకురగా విద్యుత్ స్తంభాలు, అద్వాన్నపు స్థితిలో ప్రధాన రహదారి,పొంగిపొర్లుతున్న డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్య నిర్వహణ కరువై దోమల స్వైర విహారం, సాయంత్రమైందంటే గంజాయి,గుడుంబా బాబుల ఆగడాలతో సతమతమవుతున్నామని ఇప్పటికైనా సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు శ్రీనగర్ కాలనీ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పాటుపడాలని సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీవాసులు జి.ఎస్. సత్యనారాయణ రెడ్డి, భాస్కర్, హేమంత్ రెడ్డి, సూర్యనారాయణ, రాజశేఖర్, వెంకట్,రఫిక్,శ్రీనివాస్ కోరుతున్నారు.



# ఫ్యూచర్, ఫోర్త్ సిటీల పేరుతో డ్రామాలు: కేటీఆర్

పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో మంగళవారం నిర్వహించిన రైతు నిరసన దీక్షకు కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు.

**రేపు పుస్తెల తాళ్లు ఎత్తుకెళతారు..**


'కొడంగల్‌లో ఏ ఒక్క రైతుకూ రుణమాఫీ కాలేదు. మహిళలకు రూ.2,500 పెన్షన్ ఇవ్వలేదు. కళ్యాణలక్ష్మి, తులం బంగారం పత్తాలేదు. ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు. కేసీఆర్ పాలనలో ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులు ఇక్కడికి వలస వస్తే.. ప్రస్తుతం ఇక్కడి నుంచి వలస పోవాల్సి వస్తోంది. కాంగ్రెస్ పాలనలో మొన్న రైతుల ఇంటి తలుపులు ఎత్తుకెళ్లారు. నిన్న మోటార్లు, స్టార్టర్లు తీసుకెళ్లారు. రేపు మహిళల మెడలో నుంచి పుస్తెల తాళ్లు ఎత్తుకెళ్తారు. కేసీఆర్ పాలనలో రైతులను కడుపులో పెట్టుకుని చూసుకున్నారు. 70 లక్షల మంది రైతులకు రైతుబంధు కింద 12 సీజన్లలో రూ.73 వేల కోట్లు అందాయి. కానీ రేవంత్‌రెడ్డి 420 రోజుల పాలనలో 430 మంది రైతులు, 56 మంది గురుకుల పాఠశాలల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. నాగర్‌కర్నూల్‌లో చందు అనే రైతు బ్యాంకు ఎదుట బైక్‌ను కాల్చి నిరసన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో రైతు జాదవరావ్, మేడ్చల్‌లో సురేందర్‌రెడ్డి ఆత్మహత్యలు చేసుకోగా ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్‌రెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

**రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంగా లేదు..**

42 శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీలను, రూ.15 వేలు రైతు భరోసా ఇస్తానని రైతులను, రూ.12 వేలు ఇస్తానని రైతు కూలీలను, నెలకు రూ.2,500 ఇస్తానని ఆడబిడ్డలను, స్కూటీలు ఇస్తానని యువతులను, లగ్గం చేసుకుంటే తులం బంగారం ఇస్తానని ఆడబిడ్డలను ఇలా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను రేవంత్‌రెడ్డి మోసం చేశారు. రాష్ట్ర ప్రజలు రేవంత్‌రెడ్డిని తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారు. ఇంకెవరైనా అయితే ఇప్పటికే పాడుబడిన బావిలో దూకేవారు. కాంగ్రెస్ పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదు. రేవంత్‌రెడ్డి నిజాయితీగల మోసగాడు..' అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకుల గల్లాలు పట్టుకుని నిలదీయాలని పిలుపునిచ్చారు. రైతు దీక్షలో మాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్య, మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీలు నవీన్‌కుమార్‌రెడ్డి, వాణిదేవి, ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, మర్రి జనార్ధన్‌రెడ్డి, అంజయ్య యాదవ్, బాల్క సుమన్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, గోలి శ్రీనివాస్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణా నీటి వివాదంలో కేంద్రం జోక్యం చేసుకోవాలి



**మూసీ పునరుద్ధరణకు రూ.4 వేల కోట్లు ఇవ్వండి**

**అఖిల భారత నీటిపారుదలశాఖ మంత్రుల సదస్సులో మంత్రి ఉత్తమ్**

హైదరాబాద్: కృష్ణా జలాల్లో తెలంగా ణకు జరుగుతున్న అన్యాయాన్ని నివారించడానికి ఈ వివాదంలో కేంద్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకోవాలని రాష్ట్ర నీటి పా రుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర జల్‌శక్తి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రాజస్తాన్‌లోని ఉదుయ్‌పూర్‌లో జరిగిన 2వ అఖిలభారత నీటుపారుదల శాఖ మంత్రుల సమావేశంలో ఆయున మాట్లాడారు. శ్రీశైలం జలాశయం, నాగార్జునసాగర్ కుడి కాల్వ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలించటాన్ని ఆపాలని కోరారు. ఏపీ వాడుకుంటుున్న నీటిని కచ్చితంగా లెక్కించడానికి టెలిమెట్రీ కేంద్రాలను ఏర్పాటు చేసి కృష్ణా బోర్డు పర్యవేక్షించాలని విన్నవించారు. కృష్ణా జలా ల్లో తెలంగాణకు హక్కుగా రావాల్సిన నీటి పై కృష్ణా ట్రిబ్యునల్-2 నిర్ణయం వెంటనే వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పాల మూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, సీతా రామ ప్రాజెక్టులకు సత్వరంగా నీటి కేటాయింపులు జరపాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, ఇతర బరాజ్‌ల పునరుద్ధరణకు తీసుకోవా ల్సిన శాశ్వత చర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ సత్వరంగా నివేదిక ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని మంత్రి ఉత్తుమ్ కోరారు. ప్రాజెక్టుల్లో పూడిక తీతకు కేంద్రం నిధులు ఇవ్వాలని కోరారు.

## యూట్యూబ్ షోలో అసభ్యకర వ్యాఖ్యలపై మండిపాటు

## సమాజానికే అవమానం అంటూ అభ్యంతరం

## ప్రస్తుతానికి అతడిని అరెస్ట్ చేయవద్దంటూ ఆదేశం



న్యూఢిల్లీ: యూట్యూబ్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇన్‌ఫ్లూయెన్సర్ రణ్‌వీర్ అలహాబాదియా అలియాస్ బీర్‌బైసెప్స్‌పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అతడి వ్యాఖ్యలు వక్రబుద్ధితో కూడినవంటూ మండిపడింది. 'ఇండియాస్ గాట్ లాటెంట్' పేరుతో యూట్యూబ్‌లో కమెడియన్ సమయ్ రైనా నిర్వహించిన షోలో రణ్‌వీర్ చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం కావడం తెలిసిందే. దీనిపై మహారాష్ట్ర, అసోంల్లో కేసులు నమోదయ్యాయి. ఆయన వ్యాఖ్యలను కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. "మీ మనసులో ఉన్న నీచమైన ఆలోచనలను షోలో వెళ్లగక్కారు. మీరు వాడిన పదజాలం కుమార్తెలు, తోబుట్టువులు, తల్లిదండ్రులే గాక మొత్తంగా ఈ సమాజమే అవమానంగా భావించేలా ఉంది. ఇది అశ్లీలత కాకపోతే మరేమిటి? మీపై నమోదైన కేసులను ఎందుకు కొట్టివేయాలి? దేశవ్యాప్తంగా పలుచోట్ల మీపై నమోదవుతున్న ఎఫ్ఐఆర్‌లను ఎందుకు కలపాలి?" అని న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌ల ధర్మాసనం నిలదీసింది. చౌకబారు ప్రచారం కోసం మీరు ఇలాంటివి చేస్తే, ఇలాగే చీప్ పబ్లిసిటీ కావాలనుకునేవారు బెదిరింపులకు పాల్పడతారంటూ ధర్మాసనం తలంటింది. వాక్ స్వాతంత్ర్యం ఉందని సమాజ సహజ విలువలు, సూత్రాలకు విరుద్ధంగా మాట్లాడేందుకు ఎవరికీ లైసెన్సు లేదని స్పష్టం చేసింది. అతడు వాడిన భాషను మీరు సమర్థిస్తున్నారా? అని లాయర్ అభినవ్ చంద్రచూడ్‌ను ప్రశ్నించగా, వ్యక్తిగతంగా తనకూ అసహ్యం కలిగించాయంటూ ఆయన బదులిచ్చారు.

ఆస్ట్రేలియా టీవీ ప్రోగ్రామ్‌లో ఓ నటుడి డైలాగ్‌ను కాపీ కొట్టి అలహాబాదియా ఈ వ్యాఖ్యలు చేసిన విషయం తమకూ తెలుసునని ధర్మాసనం పేర్కొంది. 'ఇలాంటి కార్యక్రమాలను ప్రసారం చేసేటప్పుడు కనీస జాగ్రత్తలు తీసుకుంటారు. పెద్దలకు మాత్రమే అనే హెచ్చరిక కనిపిస్తుంది. ఆస్ట్రేలియా కార్యక్రమాన్ని కాపీ చేసిన 'ఇండియాస్ గాట్ లాటెంట్'నిర్వాహకులు ఈ జాగ్రత్తలేవీ తీసుకోలేదు'అని ధర్మాసనం తెలిపింది.

**ఇకపై కేసులొద్దు**

అలహాబాదియాకు చంపుతామంటూ బెదిరింపులు వస్తున్నాయని, ఈ ఒక్క అంశంపైనే చాలా చోట్ల కేసులు నమోదయ్యాయంటూ లాయర్ అభినవ్ చంద్రచూడ్ తెలపడంతో అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. ఆయనను ప్రస్తుతానికి అరెస్టు చేయరాదంటూ పోలీసులను ఆదేశించింది. అదేవిధంగా, ఇదే అంశంపై ఇకపై కేసులు నమోదు చేయవద్దని స్పష్టం చేసింది. ఇకపై ఆ యూట్యూబ్ షోను ప్రసారం చేయరాదని స్పష్టం చేసింది. కొంతకాలంపాటు ఇతర షోల్లో పాల్గొనవద్దని అలహాబాదియాకు స్పష్టం చేసింది. పాస్‌పోర్ట్‌ను థానే పోలీసులకు ఇవ్వాలని, కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదని, మహారాష్ట్ర, అసోం పోలీసులకు విచారణలో సహకరించాలని అతడిని ఆదేశించింది. తనపై నమోదైన పలు ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని, వాటన్నిటిపై ఒకే చోట విచారణ జరపాలంటూ అలహాబాదియా వేసిన పిటిషన్‌పై కేంద్రం, మహారాష్ట్ర, అసోం రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. మహారాష్ట్ర సైబర్ పోలీసులు ఐటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. వివాదాస్పద కామెడీ షోకు సంబంధించిన మొత్తం 18 ఎపిసోడ్లను తొలగించాలని యూట్యూబ్‌ను కోరారు. ఖర్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరుకావాలంటూ అలహాబాదియాకు ముంబై పోలీసులు సమన్లు ఇచ్చారు. అయితే, అతడు తమతో టచ్‌లో లేడని ముంబై పోలీసులు తెలిపారు. అలహాబాదియాపై ఇండోర్, జైపూర్‌లలోనూ కేసులు నమోదయ్యాయి.



## ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం పోస్టర్ను ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

కీసర,వార్త మిర్రర్,ఫిబ్రవరి 18:కీసరగుట్టలో ఆర్యవైశ్య నిత్యన్నదాన సత్రం పోస్టర్ ను మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరణ జరిగింది.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేసి ప్రతి భక్తుడికి అన్నప్రసాదం అందించాలనే సంకల్పంతో కీసరగుట్ట ఆర్యవైశ్య నిత్యాన్నదాన అన్నదాన సత్రం కొనసాగుతుందని మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభల అధ్యక్షులు,కీసరగుట్ట నిత్యాన్నదాన సత్రం అధ్యక్షులు బెలిదె రమేష్ గుప్త,ఆర్యవైశ్య బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటీ చైర్మన్ రాయిల శ్రావణ్ గుప్తలు పేర్కొన్నారు. మంగళవారం కీసరగుట్ట బ్రహ్మోత్సవాల రివ్యూ మీటింగ్ లో భాగంగా ఆర్యవైశ్య నిత్యాన్నదాన పోస్టర్ ఆవిష్కరణ మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి,కీసర అర్ఢివో వెంకట ఉపేందర్ రెడ్డి,ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ సారథ్యంలో జరిగింది.ఈ నెల 24వ తేదీ నుండి వచ్చే నెల 1వ తేదీ వరకు కీసర గుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని లక్షల్లో విచ్చేసె భక్తులు, అధికార యంత్రాంగ దృష్ట్యా ఆర్యవైశ్య సత్రం ఆధ్వర్యంలో వారం రోజుల వారికి అన్నప్రసాదం అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో కుషాయిగూడ ఏసీపీ టి.మహేష్,ఆలయ ఈ ఓ సుధాకర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభల కోశాధికారి బచ్చు నాగేష్ గుప్త,దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ నాగమణి, ఆర్యవైశ్య నాయకులు సాయి నాథ్ గుప్త,రాజు గుప్త, దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ భద్రతలో సూపర్: సీఎం రేవంత్

చెప్పారు. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసే ప్రయత్నాల్లో భాగంగా జాతీయ స్థాయిలో ఈ సదస్సు ఏర్పాటుకు చొరవ తీసుకున్నందుకు టీజీసీఎస్‌బీ డీజీ శిఖాగోయల్, ఇతర సిబ్బందిని అభినందించారు.

**ఆదిలోనే అడ్డుకట్ట వేయాలి: మంత్రి శ్రీధర్‌బాబు**

డేటా భద్రతకు సంబంధించి డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం మార్గ దర్శకాలకు అనుగుణంగా త్వరలో తెలంగాణలో కొత్త సెక్యూరిటీ పాలసీని తీసుకు రానున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సైబర్ నేరాలను తగ్గించడం కాకుండా ఆది లోనే అడ్డుకట్ట వేసే వ్యవస్థ రావాలని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు ఏటా 10 ట్రిలియన్ డాలర్ల సొమ్ము కొల్లగొడుతున్నారని చెప్పారు. భారత్‌లో రూ.15 వేల కోట్ల వరకు దోచుకున్నారని తెలిపారు. చాలామంది మోసపోయినా పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదన్నారు. ఒక్కసారి డబ్బులు కోల్పోతే రికవరీ కష్టమని, ప్రజలే సైబర్ మోసాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మోడ్రన్ పోలీసి ంగ్‌లో టెక్నాలజీ అత్యంత కీలకమని డీజీపీ జితేందర్ అన్నారు. సైబర్ సెక్యూరిటీ పరి శోధన, విధాన సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధిలో భవిష్యత్ సహకారాల కోసం షీల్డ్-2025 విద్యారంగ భాగస్వాములైన ఐఐటీ హైదరాబాద్, నల్సార్, ఐఎస్‌బీలతో ఎంఓ యూలు కుదుర్చుకుంటున్నట్టు టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయల్ తెలిపారు. కార్యక్ర మంలో హోం శాఖ కార్యదర్శి రవిగుప్తా, ఇంటెలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రెటరీ జనరల్ రమేశ్ ఖాజా, 14 రాష్ట్రాలకు చెందిన పలువురు సీనియర్ పోలీస్ అధికారులు, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సైబర్ సెక్యూరిటీ నిపుణులు, ఐటీ, టెలికాం, రక్షణ.. ప్రజా విధాన సంస్థలు, స్టార్టప్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సదస్సు బుధవారం కూడా కొనసాగనుంది.

# ఏపీకి గ్రోత్ ఇంజన్‌గా ఆక్వా పరిశ్రమ

ఓ హోటల్‌లో గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎసటీ), ఏపీ మత్స్యశాఖ సంయుక్తంగా మూడు రోజుల పాటు నిర్వహించిన 'ఆక్వాకల్చర్ ఇన్నోవేషన్ టెక్-2.0' సదస్సుకు చివరిరోజైన మంగళవారం సీఎం చంద్రబాబు హాజరై ప్రసంగించారు. "రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 4 లక్షల ఎకరాల ఆక్వా సాగు 2029-30 నాటికి 10 లక్షల ఎకరాలకు పెరగాలి. అయితే కాలుష్య రహితంగా ఆక్వా సాగవ్వాలి. ప్రకృతి సేద్యం ద్వారా ఏపీ ఆక్వా ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఏర్పడుతుంది. ఈ విధానాన్ని అమలు చేయాలి. ఆక్వా దాణా విషయంలో తగు మార్పులు చేయాలి. ప్రతి ఆక్వా రైతూ సాగు వివరాలు రిజిస్టర్ చేయించుకోవాలి. ఇష్టానుసారం చేస్తానంటే మాత్రం ప్రభుత్వం నిబంధనల ప్రకారం వ్యవహరిస్తుంది. ఆక్వాకు ప్రాధాన్యమే మా ప్రభుత్వ అభిమతం. నిబంధనల అమలుకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తాం. కాలుష్య నియంత్రణ విషయంలో కఠినంగా ఉంటాం. రాష్ట్ర స్థూల విలువ జోడింపు(జీవీఏ)లో 8.8% ఆక్వా వాటాగా ఉంది. ఉత్పత్తి తక్కువున్నా వియత్నాం వాళ్లు విలువ జోడింపులో ముందున్నారు. వియత్నాం 3.9 మిలియన్ టన్నులు ఎగుమతులతో 13 బిలియన్ డాలర్లు ఆర్జిస్తుండగా, మనం 5 మిలియన్ టన్నుల ఎగుమతి చేస్తూ 3 మిలియన్ డాలర్లు మాత్రమే ఆర్జిస్తున్నాం. మనం కూడా ఆ దిశగా ప్రయాణం చేయడానికి ఈ సదస్సులు ఉపయోగపడతాయి. పంటల ఉత్పత్తితో పాటు ప్రాసెసింగ్ ఉంటేనే వ్యవసాయ ఆధార పరిశ్రమకు భవిష్యత్ ఉంటుంది. ఈ ప్రయత్నాలకు ప్రభుత్వం అన్ని రకాలా ప్రోత్సాహం అందిస్తుంది. మన ఉత్పత్తులను ప్రాసెస్ చేయడం ద్వారా మంచి ధరలు పొందవచ్చు. ప్రపంచ ఆహార అలవాట్లు మారుతున్నాయి. దానికి అనుగుణంగా రైతులు కూడా సాగులో మార్పులు చేయాలి. ఆహార పదార్థాల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేది రానున్న రోజుల్లో ప్రాధాన్య అంశంగా మారిపోతుంది. రానున్న రోజుల్లో దక్కే అవకాశాలను గుర్తించి, అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయి" సీఎం చెప్పారు.

# తప్పుడు కేసు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్ట్ చేశారు: వైసీపీ అధినేత జగన్

వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పటికీ పోలీసులు పక్షపాతం చూపించలేదని, రెండు వర్గాలపై కేసులు నమోదు చేశారని జగన్ తెలిపారు. అప్పట్లో చేసిన ఫిర్యాదులో వల్లభనేని వంశీ పేరులేదని గుర్తుచేశారు. ఎందుకంటే దాడి జరిగిన సమయంలో వంశీ అక్కడలేరని వివరించారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక వల్లభనేని వంశీని టార్గెట్ చేశారని జగన్ ఆరోపించారు. ఎలాగైనా వంశీని ఇరికించాలనే కుట్రతో టీడీపీ ఆఫీసుపై దాడి కేసును రీఓపెన్ చేసి, వంశీని 71వ నిందితుడిగా చేర్చారని తెలిపారు. వంశీ ఎట్టిపరిస్థితిలోనూ బెయిల్ పై బయటకు రాకుండా చూడాలనే ఉద్దేశంతోనే... గన్నవరం ఆఫీసును తగలబెట్టే ప్రయత్నం చేశారని వంశీపై కేసు పెట్టారని జగన్ విమర్శించారు. నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలనే ఉద్దేశంతో తప్పుడు కేసు పెట్టారని జగన్ మండిపడ్డారు.

# సిపిఎం జిల్లా స్థాయి క్యాడర్ క్లాసులను జయప్రదం చేయండి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు



భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 18(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):

మార్చి 1, 2 తేదీల్లో భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు నిచ్చినారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో పిల్లాయిపల్లి గ్రామ శాఖ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ప్రధానంగా రైతాంగానికి రుణమాఫీ ప్రకటించి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇంకా 40 శాతం మంది రైతాంగానికి రుణమాఫీ కాలేదని అన్నారు. రైతు భరోసా కూడా నేటికి అందరికీ అందలేదని రైతు భరోసా విషయంలో ఇంకా ఒక స్పష్టమైన వైఖరి కూడా ప్రభుత్వం దగ్గర లేదని అన్నారు. మరోపక్క గౌరెల్లి నుండి భద్రాచలం వరకు నిర్మాణం చేస్తున్న రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ రేటు ఇచ్చే విషయంలో ప్రభుత్వం తమ అభిప్రాయం తెలియజేయాలని అన్నారు. మార్చి ఒకటి, రెండు తేదీలలో పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులను సిపిఎం ఆల్ ఇండియా కమిటీ సభ్యులు బి. వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య లు బోధిస్తారని ఈ క్లాసులో సందర్భంగా మార్చి ఒకటో తేదీన సాయంత్రం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొంటున్నారని ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని, క్లాసులకు తగిన సహకారం అందించాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, మండల కార్యదర్శివర్గ సభ్యురాలు అందెల జ్యోతి, గ్రామ సభ్యులు పగిళ్ల లావణ్య, పగిళ్ల గంగారెడ్డి, పగిళ్ల మల్లారెడ్డి, అశోక్, బాతుక బిక్షపతి, కాగు నర్సింహ, కంజర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మ్ ప్లాట్లు పేరిట అనుమతి లేని లే ఔట్లలో ప్లాట్లు కొని ఇబ్బందులు పడొద్దు

## హైడ్రా కమిషనర్ ఏ.వి రంగనాథ్ ప్రకటన



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి

నగర శివార్లలో ఫార్మ్ ప్లాట్ల పేరిట అమ్మకాలు జరుగుతున్నాయని.వీటిని కొన్న వారు తర్వాత ఇబ్బందులు పడాల్సి ఉంటుందని హెచ్చరించారు హైడ్రా కమిషనర్.ఫార్మ్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై నిషేదం ఉన్నప్పటికీ.కొన్ని ప్రాంతాల్లో అమ్మకాలు జరుగుతున్నాయని హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల మేరకు తెలుస్తోంది. రంగారెడ్డి జిల్లాలో అనేక ప్రాంతాల్లో రాజేంద్రనగర్ మండలం, లక్ష్మిగూడ విలేజ్ సర్వే నంబరు 50లోని 1.02 ఎకరాల్లో ఫార్మ్ ప్లాట్ల పేరిట లే ఔట్ వేసి అమ్మేస్తున్నారని సోమవారం హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులందాయి.ప్రజావాణిలో పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌గారు నగర ప్రజలను అప్రమత్తం చేశారు. తెలంగాణ మున్సిపల్ యాక్ట్ 2019, తెలంగాణ పంచాయత్ రాజ్ యాక్ట్ 2018లో పొందు పరిచిన విధంగా ఎక్కడా ఫార్మ్ ప్లాట్లు అమ్మడానికి లేదనిపేర్కొన్నారు. ఫార్మ్ ల్యాండ్ అంటే 2 వేల చదరపు మీటర్లు, లేదా 20 గుంటల స్థలం ఉండాలని ప్రభుత్వం గతంలోనే నిర్దేశించిందని చెప్పారు. ఈ మేరకు ఫార్మ్ ప్లాట్లు రిజిస్ట్రేషన్లు చేయరాదని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు ఆదేశాలు కూడా ప్రభుత్వం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. జీవో నంబరు 131 ప్రకారం 31.8.2020 తర్వాత వెలసిన అనాథరైజ్డ్ లే ఔట్లలో ప్లాట్లలో ఇల్లు నిర్మించడానికి ఎలాంటి అనుమతులు ఇచ్చేది లేదని ప్రభుత్వం స్పష్టం చేసిన విషయాన్ని అందరూ గమనించాలన్నారు. నగర పరిధిలో హెచ్ ఎండీఏ నిబంధనల ప్రకారం 10 శాతం పార్కులకోసం, 30 శాతం రహదారుల కోసం స్థలాలను కేటాయించాల్సి ఉన్నా ఎక్కడా ఆ నిబంధనలను కూడా పాటించడంలేదని ఫిర్యాదుదారులు హైడ్రాకు నివేదించారు.

# లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి యువ నాయకుల ఆధ్వర్యంలో సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో, చీకటిమామిడి హై స్కూల్ మరియు బొమ్మలరామారంలోని మోడల్ స్కూల్, మరియు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలోని విద్యార్థులు తో సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి వారికి బహుమతులు కూడా అందజేశారు,ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిగా వచ్చిన లంబాడి హక్కుల పోరాట సమితి బోనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ చూపిన మార్గాన్ని ఆచరించాలని, ఆయన త్యాగాలను విద్యార్థులకు తెలియజేశారు, బంజారా చరిత్ర విద్యార్థులకు వివరించారు, పేదింటి బతుకులు మారాలంటే చదువుని ఆయుధంగా చేసుకొని మన జీవితాలు మార్చుకోవాలని తెలియజేశారు, బంజారా సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ కోరారు, విద్యార్థులకు ఇది పరీక్షల సమయం కావున మీరు పరీక్షల దృష్టిపెట్టి అత్యంత మంచి మార్క్ లు సంపాదించాలని, జీవితంలో అత్యున్నత లక్ష్యం పెట్టుకుని ఆ లక్ష్యం దిశగా ప్రయాణం చేయాలని,ఎలాంటి చెడు అలవాట్లకు,వ్యసనాలకు వెళ్లకుండా క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేర విధంగా లక్ష్యసాధన ఏర్పరచుకోవాలని కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీహరి జీ వి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ నాయక్,మండల్ ఉపాధ్యక్షులు నరేష్ నాయక్, బిజెపి మండల అధ్యక్షులు వినోద్ నాయక్,సుమన్ నాయక్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సేవాలాల్ సేన యూత్ సభ్యులు తిరుమల గిరి ,గౌరవ అధ్యక్షులు,అశోక్, కుమర్, అధ్యకుడు తేజ నాయక్,నరేష్ నాయక్,సాగర్ నాయక్,సాయి నాయక్,రాజశేఖర్ నాయక్,నితిన్ నాయక్, పాల్గొన్నారు

# అన్నదాతలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## - చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్ -

మందమర్రి ఫిబ్రవరి 18: వార్త మిర్రర్ ప్రతినిధి అన్నదాతలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ కోరారు. మండలంలోని సారంగపల్లి గ్రామంలో రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై రైతులందరికీ అవగాహన ఉండాలని, పథకాల విధి విధానాలు తెలుసు కోవాలని సూచించారు. తద్వారా పథకాల వినియోగం జరిగి రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు.అదే విదంగా ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ వంటి పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం ఉద్యానవన అధికారి కల్యాణి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు,సబ్సిడీ వివరాలు,సూక్ష్మ సేద్య పరికారాలపై సబ్సిడీ,పందిరి కూరగాయల సాగు,ఆయిల్ పామ్ లో అంతర పంటగా కొకోవా సాగు,తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన,ఎస్ బీ ఐ జనరల్ ఇన్సూరెన్స్ వంటి పథకాలపై తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ అధికారి రాజేష్ రైతులకు అవగాహన కల్పించారు.వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన పశు సంవర్ధక శాఖ,ఉద్యానవన శాఖ,మత్స్య శాఖ, పట్టు పురుగుల పెంపకం,తేనెటీగల పెంపకం వంటి అంశాలపై రైతులకు కావలసిన సమాచారం కోసం సంబంధిత శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి వ్యవసాయ శాఖ తోడ్పడుతుందని తెలిపారు.సమావేశంలో పంచాయతి కార్యదర్శి సవ్య, రైతులు కమల మనోహర్, ఫిరోజ్, రాయమల్లు, ఆసంపెల్లి రాజయ్య, ఖలీమ్, గౌస్, ముజఫర్, మహేందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చెన్నూరు సహాయ వ్యవసాయ అధికారి బానోత్ ప్రసాద్



## పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జాతీయ ఆరోగ్య మిషన్ బృందం వైద్యులు

మందమర్రి ఫిబ్రవరి 18: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలోని దీపక్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ ను జాతీయ ఆరోగ్య మిషన్ వైద్య బృందం సభ్యులు సందర్శించారు. మంగళవారం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ ఆరోగ్య మిషన్ వైద్యులు డాక్టర్ రమణ డాక్టర్ శ్రీనివాస్ బృందం సభ్యులు సందర్శించారు. ఈసందర్భంగా జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమాల్లో భాగంగా ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, కల్పిస్తున్న సదుపాయాలు, నిధులు, ఉద్యోగాలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, ఆయుష్మాన్ భవ, డిజిటల్ సేవలు, వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యల పై సమీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆరోగ్యకేంద్రంలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్ నాయక్, ఉపవైద్యాధికారి డాక్టర్ మానస, ప్రశాంతి, డిపిఓ వెంకటేశ్వర్లు, సిహెచ్ఓ వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## క్యాట్ పరీక్షల్లో రాణించిన పాణినీయా మహావిద్యాలయ విద్యార్థులు

ఎల్బీనగర్,18 ఫిబ్రవరి:ఉత్తమ సాధన తోనే మెరుగైన ఫలితాలు సాధిస్తారని పాణినియా మహా విద్యాలయ ప్రిన్సిపాల్ ఉషారాణి చెప్పారు. క్యాట్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన పానీనియా మహా విద్యాలయ విద్యార్థులను మంగళవారం శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్ అభినంది, సర్టిఫికెట్లను అందజేశారు. క్యాట్ ఒలంపియాడ్ పరీక్షలలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 73 మంది పాల్గొనగా 11 మంది విద్యార్థులు ప్రైజ్ మనీ, 38 మంది విద్యార్థులు మోడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు, 24 మంది విద్యార్థులు సర్టిఫికెట్లను సాధించారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ పెట్టడం కారణంగా ఫలితాలు సాధించామని చెప్పారు. టీచింగ్ మెతలాడజీ, సి- బ్యాచ్, ఎస్ - బ్యాచ్ వంటి అకాడమిక్ కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి అద్భుతమైన ఫలితాలు రాబడుతున్నామని తెలిపారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కో ఆర్డినేటర్ రవికుమార్, డీన్ నాగేశ్వరరావు, సి బ్యాచ్ ఇన్చార్జి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి క్యామ మల్లేష్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలోని బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్)ను మర్యాదపూర్వకంగా కలిసి, పూల బోకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి క్యామ మల్లేష్ ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## రాజకీయ నాయకుల కనుసైగలలో అక్రమ నిర్మాణాలు

### రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణాలు

### జిహెచ్ఎంసి ఆదాయానికి గండి

### నోటీసులకే పరిమితం అవుతున్న మల్కాజ్గిరి టౌన్ ప్లానింగ్ అధికారులు



వార్త మిర్రర్, మల్కాజ్ గిరి:మల్కాజ్ గిరి సర్కిల్ పరిధిలో రాజకీయ నాయకుల అండదండలతో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్న సంబంధిత టౌన్ ప్లానింగ్ విభాగం అధికారు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వివరాల్లోకి వెళితే మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని ప్రధాన రహదారులపై రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. వాణి నగర్ ప్రధాన రహదారిపై రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణం చేస్తున్నారని ఈ విషయంపై స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలుసుకున్న సదరు నిర్మాణదారుడు స్థానిక ప్రజా ప్రతినిధి అండదండలతో నిర్మాణం పూర్తి కాకముందే సున్నం వేసి నిర్మాణం కొనసాగిస్తున్నాడని తెలిపారు. ప్రజా ప్రతినిధి అండదండలతో మల్కాజ్గిరి లో ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరగడం లేదా తమది ఒక్కటే అక్రమ నిర్మాణమా అని ఎదురు ప్రశ్నిస్తుండడం గమనార్హం. సఫిల్గుడా చౌరస్తా మినీ ట్యాంక్ బండ్ ఎదురుగా ఎలాంటి అనుమతులు లేకుండా జి ప్లస్ టు నిర్మాణం చేస్తూ జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యం వహించడం పట్ల పలువురు అధికారుల తీరును బహిరంగంగా విమర్శిస్తున్నారు. సామాన్య మానవుడు చిన్నపాటి నిర్మాణం చేస్తే నోటీసులు జారీ చేసి భయభ్రాంతులకు గురిచేసి నిర్మాణాలు తొలగిస్తారని కానీ గల్లి రాజకీయ నాయకుల అండదండలు ఉంటే ప్రధాన రహదారులపై అక్రమ నిర్మాణాలు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన నోటీసులు జారీ చేస్తున్నామని చెప్పి కాలయాపన చేస్తున్నారని టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేసేలోపే అక్రమ నిర్మాణదారులు భవనాలకు సున్నాలు వేసి గృహప్రవేశాలు కూడా చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి మల్కాజ్గిరి టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులకే పరిమితం కాకుండా అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకొని మున్సిపల్ ఆదాయానికి గండి పడకుండా చూడాలని సర్కిల్ ప్రజలు కోరుతున్నారు.



## శ్రీ శ్రీ శ్రీ మడేలు మాచేశ్వర సీతమ్మ గార్ల తృతీయ వార్షికోత్సవం

కల్వకుర్తి ఫిబ్రవరి 18 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి కైలాసం గుట్ట రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ మడేలు మాచేశ్వర సీతమ్మ గార్ల తృతీయ వార్షికోత్సవం లో బిజెపి నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి వారు శివపార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసినందుకు రజక సంఘం నాయకులను అభినందించారు.బిజెపి నాయకులు మరియు రజక సంఘం నాయకులతో కలిసి ప్రత్యేక పూజా,అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు ఆచారి గారిని శాలువాతో సత్కరించడం జరిగింది.బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, బేబీదేవ్, విజయ్ ,పర్వతాలు, రజక సంఘం నాయకులు, శ్రీనివాస్,అంజయ్య,మడేల్, బాలు పాల్గొన్నారు.



## అన్నదాన సత్రం కరపత్రాన్ని ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి

కీసర,వార్త మిర్రర్,ఫిబ్రవరి 18:మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా కీసరగుట్ట శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం ఆధ్వర్యంలో జరిగే అన్నదాన కార్యక్రమం కరపత్రాలు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ విజేందర్ రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి,ఆలయ చైర్మన్ నారాయణ శర్మ, వాసవి ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు బేలిదే రమేష్ గుప్తా,ఉత్సవ కమిటీ చైర్మన్ రాయల శ్రవణ్ కుమార్ గుప్తా,అన్నదాన సత్రం కోశాధికారి బచ్చు నగేష్ గుప్తా,ఉత్సవ కమిటీ సభ్యులు బెలీదే రాజు గుప్త,బెలీదే సాయినాథ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.





## యువత క్రీడల్లో రాణించాలి క్రీడా స్పూర్తితో లక్ష్యాలు చేరుకోవాలి.

### - బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ ఫిబ్రవరి 18 వార్త మిర్రర్ ప్రతినిధి:–ఊర్కొండ మండలం తిమ్మనపల్లి గ్రామంలో నిర్వహించిన ఉమ్మడి మిడ్జిల్ ఊర్కొండ మండల స్థాయి వాలీబాల్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు,నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, కరాటే అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరై వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించడం ఎంతో హర్షించదగిన విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నాగర్ జిల్లా కౌన్సిల్ నెంబర్ లక్ష్మారెడ్డి ఊర్కొండ మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్ గ్రామ మాజీ సర్పంచ్ సుదర్శన్ మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు గారు శివుడు బ్రహ్మచారి సందీప్ కుమార్ మల్లేష్ కొమ్ము శ్రీను హరీష్ ప్రదీప్ ముత్యాలు మరియు గ్రామ పెద్దలు రాములు రమేష్ తిరుపతయ్య సుదర్శన్ మధుసూదన్ యువకులు శ్రీశైలం శ్రీకాంత్ రవి లింగం శ్రీకాంత్ శేఖర్ కృష్ణయ్య ఆంజనేయులు తేజ సాయి శేఖర్ ఉమ్మడి మండలం వివిధ గ్రామాల క్రీడాకారులు తిమ్మనపల్లి గ్రామ యువకులు గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.




## క్రీడలతో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 18

చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ట్రినిటీ హై స్కూల్ లో స్పోర్ట్స్ మీట్ 2025 ప్రైమరీ సెక్షన్ వారికి చౌటుప్పల్ వి వి ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు విచ్చేసి వేడుకలను ప్రారంభోత్సవం చేశారు.జ్యోతి ప్రజ్వలన చేసి చిన్నపిల్లలు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.ఆట పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడు చదువు కాకుండా ఆటపాటలలో ముందంజ ఉండాలని అన్నారు. అలాగే వివిధ ఆటల ఆడితే చక్కని శరీరం ఆరోగ్యం తో పాటు మానసిక ఉల్లాసం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కెవిబి కృష్ణారావు, ప్రిన్సిపాల్ మంజుల,గాంధీ గ్లోబల్ కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి,గాంధీ గ్లోబల్ శాఖ చైర్మన్ వెన్ రెడ్డి సంధ్య,ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసిన బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా, వెల్పుకొండ వెంకటేష్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 18 ....తెలంగాణ జాతిపిత, బంగారు తెలంగాణ రాష్ట్ర నిర్మాత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆ, ర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కెసీఆర్ ) జన్మదినం సందర్భంగా డాక్టర్ వేల్పుకొండ వెంకటేష్ బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి ఎర్రవెల్లిలోని కెసిఆర్ ఫామ్ హౌస్ లో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లా డుతు పోరాటం మనకు కొత్త కాదు మన తెలంగాణ ఆగం అవుతుంది కాబట్టి మళ్ళీ మనం అధికారంలో వచ్చి మన తెలంగాణను కాపాడుకుందాం అని ధైర్యం చెప్పారని వెంకటేశ్ పేర్కొన్నారు.



## ఎమ్మెల్సీ కవిత కు ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్వి విద్యార్థి నాయకులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 18

పెద్దగట్టు జాతర సూర్యాపేట జిల్లాకు వెళ్తున్న సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు చౌటుప్పల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మెయిన్ రోడ్ వద్ద బిఆర్ఎస్వి విద్యార్థి సంఘ%శీ% ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలకడం జరిగింది. బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముటుకులోజు రాఘవ కల్వకుంట్ల కవిత కి ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తూర్పునూరి నరసింహ,మహమ్మద్ ఫరాన్,ఇమిడి ఈశ్వర్, సిల్వర్ విజయ్ కుమార్,పన్నాల శశిధర్ రెడ్డి, గంగాదేవి శివ,ఊదరి రాకేష్, కోడూరి చరణ్, ఇమ్రాన్, శ్యామల చింటూ తదితర విద్యార్థి , యువజన నాయకులు పాల్గొన్నారు

# పట్టబద్రుల వాణిని మండలిలో వినిపిస్తా

### -తనను గెలిపించాలని ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ప్రచారం -





మందమర్రి ఫిబ్రవరి 18 : వార్త మిర్రర్ ప్రతినిధి ఉమ్మడి కరీంనగర్ మెదక్ నిజాంబాద్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా తను ఆదరించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, పట్టభద్రుల వాణిని శాసన మండలిలో వినిపిస్తానని,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పట్టణంలో పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఉదయం సింగరేణి హైస్కూల్ మైదానంలో మార్నింగ్ వాక్ లో బాగంగా వాకర్స్ తో కలిసి మాట్లాడారు.అనంతరం మైదానంలో కొద్ది సమయం క్రీడాకారులతో కలసి క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు.అనంతరం సింగరేణి యోగ కేంద్రంలో యోగా సాధకులతో మాట్లాడుతూ తనను ఆదరించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం పట్టణంలోని మార్కెట్ పాలచెట్టు, పాత బస్టాండ్ ప్రాంతాల్లో పట్టభద్రులను కలిసి తనను గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాలుగు జిల్లాల పరిధిలో నిరుద్యోగుల గొంతును శాసనమండలిలో వినిపించి పట్ట భద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పట్టబద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు, ఉద్యోగాల భర్తీ కోసం మండలిలో గొంతు విప్పుతానని స్పష్టం చేశారు. కరీంనగర్లో మేయర్ గా బాధ్యతలు చేపట్టి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. పట్టభద్రుల గొంతును శాసనమండలిలో వినిపించి నిరుద్యోగ నిర్మూలనకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గం ఇన్చార్జి డా,, రాజా రమేష్, పట్టణ నాయకులు జే రవీందర్, బండారి సూరిబాబు, మద్ది శంకర్, కనకం రవీందర్, పల్లె నరసింహులు, బండ రవి, టీబీజీకేస్ కేంద్ర కమిటీ నాయకులు సంపత్ కుమార్, ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ లు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 21 నుండి కొత్త జిల్లాల పర్యటనలు,మండల స్థాయి కమిటీలు వేస్తాం.

### ఫార్ములా 21 తో ముందుకు వెళ్తాం

### బీసీల నాయకత్వం బలోపేతమయ్యే తరుణమిదే

### దాసు సురేశ్ , వ్యవస్థాపక అధ్యక్షులు , బీసీ రాజ్యాధికార సమితి



హనుమకొండ వార్త మిర్రర్ ప్రతినిధి.... కులగణనతో తెలంగాణాలో సామాజిక విప్లవం మొదలయ్యిందని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ పేర్కొన్నారు.. బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి ముంజాల రాజేందర్ గౌడ్ నేతృత్వంలో మంగళవారం ఎర్రగట్టు గుట్ట వద్దగల ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన ఉత్తర తెలంగాణ ముఖ్య నాయకుల సమావేశానికి దాసు సురేశ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు..రాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాలను, క్షేత్రస్థాయి స్థితిగతులను ముఖ్య నాయకులు విశ్లేషించారు.. తెలంగాణ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా లిఫార్ములా 21లిను అనుసరించి అన్ని కొత్త జిల్లాల్లో, నియోజక వర్గాలలో, మండలాలలో ప్రతీ యూనిట్ లో 21 మంది ముఖ్యులతో స్థానిక కమిటీలను ఏర్పాటు చేయాలని, కార్యవర్గ నిర్మాణం పూర్తయిన వెంటనే క్యాడరుకు రెండు రోజుల శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు..తదనంతరం దాసు సురేశ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల పర్యటనలను విజయవంతంగా పూర్తిచేసి సంభందిత కమిటీలను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ఈ ప్రక్రియకు కొనసాగిపుగా నూతన జిల్లాల పర్యటనను ఈ నెల 21 నుండి భూపాలపల్లి జిల్లా నుండి ప్రారంభించనున్నట్లు దాసు సురేష్ తెలిపారు. ఈ క్రమంలో తమ కార్యవర్గాన్ని ఉత్తర, దక్షిణ ,సెంట్రల్ విభాగాలుగా నియమించి తదుపరి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. తథనంతరం రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో పెద్ద ఎత్తున బీసీ నాయకుల గెలుపు దిశగా తమ భవిష్యత్ కార్యాచరణను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఏరుకొండ హైమావతి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గాజు యుగేందర్ యాదవ్, హనుమకొండ గౌరవ అధ్యక్షులు జూలూరి రమేష్ గౌడ్ ,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్, అదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మాచర్ల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి, హన్మకొండ మండల ఇన్చార్జి జనార్ధన్, కొడుపు గంటి శ్రీధర్, చిరంజీవి, హసన్ పర్తి మండల అధ్యక్షుడు రాకేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

### - ఇటిక్యాల బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం లో మాజీ జడ్ పి చైర్ పర్సన్ దావ వసంత

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 18

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా తొలి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావవసంత సురేష్ హాజరైనారు.. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ ఇటిక్యాల గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ ఐకమత్యంగా ఉండి జిల్లాలోనే ఆదర్శవంతంగా నిలుస్తున్నారని, ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ఎవ్వరు కూడా అధైర్యపడవద్దని ఆమె అన్నారు.. అనంతరం అందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, యూత్ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, పార్టీ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు స్పందన, మండల నాయకులు, మండల మహిళా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామ శాఖ మహిళా సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 20న ఇటిక్యాల్ లో జరిగే ఉచిత కంటి వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 18జగిత్యాల జిల్లా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 20 వ తేదీ గురువారం రోజున ఇటిక్యాల గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు రాయికల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్ తెలిపారు. కరీంనగర్ రేకుర్తి కంటి వైద్యులు శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేసి మోతే బిందు ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి రేకుర్తి కరీంనగర్ కంటి వైద్య హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఇట్టి శిబిరం రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. శిబిరానికి వచ్చేవారు తెల్ల రేషన్ కార్డు,ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకురావాలని తెలిపారు. సమాచారం కొరకు ప్రోగ్రాం చైర్మన్ కొమ్ముల ఆది రెడ్డి 9441057050, కో చైర్మన్ బొడ్గం అంజిరెడ్డి 9949681986, కనపర్తి శ్రీనివాస్ 9849366019, మండలోజు శ్రీనివాస్ 9949325389 చరవాణిలో సంప్రదించాలని తెలిపారు.

## రాష్ట్ర బీసీ జర్నలిస్టుల ఫోరం అడ హాక్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బద్దుల శ్రీధర్ యాదవ్ కు ఆర్థిక శుభాకాంక్షలు

### స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

బీసీ సమాజాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు, రాష్ట్ర బీసీ జర్నలిస్టు ఫోరం ప్రధాన కార్యదర్శిగా మీరు కృషి చేయాలని, బీసీ వర్గాలనే కాకుండా బీసీ జర్నలిస్టులు కూడా ఏకతాటిపైకి తీసుకురావాలని, బీసీ సమస్యల పరిష్కా రానికి కృషి చేయాలని తెలిపారు రాపర్తి సురేష్ గౌడ్. బీసీ జర్నలిస్టులుగా బీసీ కుల వృత్తుల వారి సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని తెలిపారు. తెలంగాణలోని గీత కార్మికులకు ప్రభుత్వం నుంచి కాటమయ్య కిట్లు సేఫ్టీ మూకులు ప్రతి గీత కార్మికుడికి అందేలా ప్రభుత్వం దృష్టికి పత్రిక ద్వారా తీసుకెళ్లాలని ప్రతి బీసీ కులం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కృషి చేయాలని తెలిపారు. స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



## ప్రభుత్వ పాఠశాలల్లో నే నాణ్యమైన విద్య..జిల్లా మానిటరింగ్ కమిటీ.

### ఇటిక్యాల ఉన్నత పాఠశాల, మాడల్ స్కూల్లలో ఎఫ్.ఎ మార్కులను పరిశీలించిన మానిటరింగ్ టీం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 18

రాయికల్ మండలంలోని ఇటిక్యాల ఉన్నత పాఠశాల, మాడల్ స్కూల్లలో ఎఫ్.ఎ మార్కులను జిల్లా మానిటరింగ్ టీం సభ్యులు తాట్లవాయి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్, ఇటిక్యాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ లు పదవ తరగతి ఎఫ్.ఎ మార్కులను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వ విద్యను, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. వార్షిక పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించాలని, ఆ దిశగా విద్యార్థులు కష్టపడి చదివి ధైర్యం తో భయం లేకుండా పరీక్షలు వ్రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటర్ టీం సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ, బొమ్మకంటి రవి కుమార్, వేముగంటి గిరిధర్, మండలోజు రవీందర్, ఆర్.యు.పి.పి.రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజంగి రాజేశం తదితరులు పాల్గొన్నారు.

